# ఒక అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి

**తెలంగాణ రైల్వే ప్రాజెక్టుల దుస్థితి**

**భూసేకరణపై దృష్టిపెట్టని కేంద్రం**

**మౌళిక సదుపాయాల కల్పనలో అలసత్వం**

**నేటి కేంద్ర బడ్జెట్‌తో ప్రయోజనమెంతో..!?**

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టుల పరిస్థితి ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కిలా ఉంది. విపరీతమైన జాప్యం మూలంగా ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తున్నది. ప్రాజెక్టులు మంజూరవుతున్నా వాటిని కార్యాచరణలోకి తెచ్చి, ప్రయాణీకుల అవసరాలు తీరేలా చేయడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నది. రాష్ట్రానికి రూ. 35 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేశామనీ ఒకవైపు మోడీ సర్కారు చెబుతున్నది. అదే సందర్భంగా వేగంగా వాటిని అమల్లోకి తేవడంలో మాత్రం వెనకపడుతున్నది. దాదాపు 20 ప్రాజెక్టులకు 600 ఎకరాల భూమిని సేకరించడంలో ఆలస్యం మూలానా ఆ ప్రాజెక్టులన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో కొత్త లైన్లతోపాటు డబ్లింగ్ చేయాల్సిన ప్రాజెక్టులు ఉన్నట్టు దక్షిణమధ్య రైల్వే అధికారులు చెబుతున్నారు. భూసేకరణ జరగకపోవడంతో తెలంగాణలో పలు ప్రాజెక్టులకు మోక్షం కలగడం లేదు. మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త రైల్వే లైన్ 31 కిలోమీటర్ల మేర భూమి అవసరం. సిద్ధిపేట, సిరిసిల్ల మధ్య ఇది జరగాల్సి ఉంది. రాష్ట్రవాటా నిధులు ఇవ్వకపోవడంతో ఇది పెండింగ్‌లో పడినట్టు సమాచారం. కాజీపేట- విజయవాడ మూడో లైన్ వరంగల్ రూరల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భూమిని సేకరించడంలో ఆలస్యంగా కారణంగా 219.64 కిలోమీటర్ల నిర్మాణానికి ఆటంకమేర్పడింది. బీబీనగర్-గుంటూరు డబ్లింగ్ సైతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది.
యాదాద్రి-భువనగిరితోపాటు నల్లగొండ జిల్లాల్లో 150 ఎకరాలకు పైగా భూమిని సేకరించకపోవడంతో ఈ ప్రాజెక్టు తీవ్ర ఆలస్యమవుతున్నది.
మునీరాబాద్-మహబూబ్‌నగర్ కొత్త లైన్ భూసేకరణ అడ్డంకులు కారణంగా నిలిచిపోయింది. డోర్నకల్-మిర్యాలగూడ, రామగుండం-మణుగూరు, కరీంనగర్-హసనపర్తి, పటాన్‌చెరు-ఆదిలాబాద్ లైన్లతో సహా పలు ప్రాజెక్టు పనులు భూమి అందుబాటులో లేకపోవడంతోపాటు అనుమతులు, నిధుల కోసం ఎదురుచూడాల్సి వస్తున్నది.




పట్టణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పన సవాల్‌గా మారింది. చర్లపల్లి టర్మినల్‌ను కొత్త ఉపగ్రహ టెర్మినల్‌గా మార్చాలంటే మెరుగైన అప్రోచ్ రోడ్లు లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అవసరమైన మౌళిక సదుపాయాలు అందుబాటులో లేవు. దీంతో ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదు. కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకారం, సమన్వయం లేక కష్టాలు కొనసాగుతున్నాయి. రోడ్డు ఓవర్ బ్రిడ్జ్(ఆర్‌వోబీ), రోడ్డు అండర్ బ్రిడ్జ్(ఆర్‌యూబీ)ల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నాయి. ఈ తరహాలో దాదాపు 50 బ్రిడ్జిలు ఇంకా పునాదులు సరికదా పరిపాలన అనుమతులే రాలేదు. హైదరాబాద్-మౌలాలీ యార్డులకు సమీపంలో ఉన్న భారీ ట్రాఫిక్ ప్రాంతాలు వర్షాకాలంలో ట్రాక్ వరదల సమస్యలను ఎదుర్కొంటున్నాయి. డ్రైనేజీ సమస్యలు తప్పడం లేదు. జీహెచ్ఎంసీ అధికారులు, కేంద్ర అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా అడుగులు ముందుకు పడటం లేదు. కాజీపేటలో రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ దీర్ఘకాలికంగా పెండింగ్‌లోనే ఉండటం తెలిసిందే. ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైల్ కోసం సర్వేలు, ప్రణాళికలు ప్రారంభదశలో ఉన్నాయి. వేగంగా ఆ ప్రక్రియ పూర్తికావడం లేదు. రైల్వేల్లో విద్యుదీకరణ జరుగుతున్నా, ఆధునిక ట్రాఫిక్ డిమాండ్లు ముందుకొస్తున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 40 స్టేషన్లల్లో పనులు కొనసాగుతున్నా, కొన్ని షెడ్యూల్ కంటే వెనుకపడినట్టు సమాచారం. రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెంచాల్సిన అవసరం కనిపిస్తున్నది. అటవీ అనుమతులు రాకపోవడంతో కిలోమీటర్ల తరబడి పనులు ఆగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో రైల్వేల అభివృద్ధికి అనేక ఆటంకాలు ఎదురవుతున్నాయి. సమయానుకూలంగా కేంద్రం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం సైతం తన వాటాలను సమకూర్చడంలో ఒకింత వెనుకబాటు కనిపిస్తున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తికావడానికి ఆటంకంగా మారుతున్నది. అటవీ అనుమతులు ఇవ్వడంలో జరుగుతున్న తీవ్రమైన జాప్యంతో రైల్వే పనులు తీవ్ర ఆలస్యమవుతున్నది.

## ఆర్థిక పతనం దిశగా ఐరాస

**బకాయిలు చెల్లించండి :**

**సభ్యదేశాలకు సెక్రటరీ జనరల్ గుటెర్రెస్ వినతి**



**న్యూయార్క్ :** ఐక్యరాజ్యసమితి పతనం దిశగా అడుగులు వేస్తోందని ఆ సంస్థ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ హెచ్చరించారు. తక్షణమే ఆర్థిక నిబంధనలను ప్రక్షాళన చేయాలని, 193 సభ్యదేశాలు తమ బకాయిలను వెంటనే చెల్లించాలని అంటూ లేనిపక్షంలో అంతర్జాతీయ సంస్థ పతనం తప్పదని ఆయన తెలిపారు. ప్రధానంగా అమెరికాను ఉద్దేశించి గుటెర్రెస్ ఈ సందేశాన్ని ఇచ్చినట్టు కన్పిస్తోంది. ఎందుకంటే ఐరాస రెగ్యులర్ బడ్జెట్‌కు అమెరికా 2.196 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది. దీనికి తోడు ఈ ఏడాది 767 మిలియన్ డాలర్లు బకాయి పడింది. వివిధ దేశాల బకాయిలు పేరుకుపోతున్న నేపథ్యంలో సభ్యదేశాలకు గుటెర్రెస్ లేఖ రాస్తూ రోజువారీ కార్యకలాపాల నిర్వహణ కోసం చేతిలో ఉన్న సొమ్ము జూలై నాటికి అయిపోతుందని తెలియజేశారు. నగదు నిల్వలు అడు గంటితే కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సభ్యదేశాలన్నీ తమ కర్తవ్యాన్ని గౌరవించి బకాయిలను పూర్తిగా, సకాలంలో చెల్లించాలి. లేదా సభ్యదేశాలు నిబంధనలను ప్రక్షాళన చేసి ఆర్థిక పతనాన్ని నివారించాలి' అని గుటెర్రెస్ తన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆయన తన లేఖలో ఏ దేశం పేరునూ ప్రస్తావించనప్పటికీ అతి పెద్ద దాతగా ఉన్న అమెరికా తన బకాయిలను చెల్లించకపోవడం వల్లనే ఆర్థిక సంక్షోభం తలెత్తిందని రాయిటర్స్ గతంలోనే తెలిపింది. బకాయిలతో పాటు ఐరాస చేపడుతున్న శాంతి పరిరక్షణ కార్యకలాపాల నిమిత్తం కూడా అమెరికా 1.8 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంది. బకాయి పడిన దేశాల జాబితాలో అమెరికా తర్వాతి స్థానం వెనిజులాదే. ఆ దేశం 38 మిలియన్ డాలర్లు బకాయి పడింది. గత సంవత్సరం చివరి నాటికి ఐరాసకు రావాల్సిన మొత్తం బకాయిలు 1.568 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయని గుటెర్రెస్ తెలిపారు. 2024 చివరి నాటికి ఉన్న బకాయిలతో పోలిస్తే ఇది రెట్టింపు కంటే ఎక్కువ మొత్తమే. ట్రంప్ ప్రభుత్వం గత సంవత్సరంలో దమ్మిడీ కూడా ఇవ్వలేదు. రావాల్సిన బకాయిలు కొండలా పేరుకుపో తుంటే ఐరాస లిక్విడిటీ నిల్వలు ఆవిరైపోతు న్నాయి. చెల్లింపుల పరిస్థితి మెరుగుపడని పక్షంలో ఐరాస 2026వ సంవత్సరపు 3.45 బిలియన్ డాలర్ల బడ్జెట్ హామీలను నెరవేర్చలేదని గుటెర్రెస్ చెప్పారు. చెల్లింపుల రూపంలో డబ్బు రాకపోయినప్పటికీ బడ్జెట్ నుంచి ఖర్చు చేయని సొమ్మును సభ్యదేశాలకు వాపసు చేయాల్సి ఉంటుందని ఆయన గుర్తు చేశారు.

## జస్టిస్ బి సుదర్శన్‌రెడ్డికి రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డు

- తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ప్రకటన

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సేనాని, సీపీఐ అగ్రనేత రావి నారాయణరెడ్డి స్మారక జాతీయ అవార్డును అందజేయనున్నట్టు తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్ట్ ఒక ప్రకటనలో పేర్కొంది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవార్డును సుదర్శన్‌రెడ్డికి అందజేయనున్నట్టు తెలిపింది. అదే రోజు 'భారత రాజ్యాంగం-భావప్రకటన స్వేచ్ఛ' అనే అంశంపై ఆయన స్మారకోపన్యాసం చేయనున్నారు.

## కౌలు రైతు చట్టం అవసరం

- రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి

**నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రంలో కౌలు రైతు చట్టం, ఎఫ్‌పీవో అవసరం ఉందని రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో రైతు కమిషన్ సభ్యులతో ఆయన చర్చించారు. ఇటీవల స్టడీ టూర్‌పై రైతు కమిషన్ ఇతర రాష్ట్రాల్లో పర్యటించిన నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు. కేరళలో కౌలు రైతు విధానంపై కమిషన్ అధ్యయనం చేసిందని తెలిపారు. కేరళ రాష్ట్రంలో కుటుంబ స్త్రీ ప్రాజెక్టు పేరుతో కౌలు రైతు విధానం అమలవుతోందని పేర్కొన్నారు. ఆ అనుభవాలతోపాటు 2011లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం కౌలు రైతు చట్టం తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. సమావేశంలో కమిషన్ సభ్యులు రాములు నాయక్, కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, భూమి సునీల్, కమిషన్ అధికారులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలి

- కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటి విమర్శించింది. ఈ మేరకు శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం జిల్లా బోడియా తాండా ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో 14 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని బీసీ కళాశాల వసతి గృహంలో కలుషిత ఆహారం తిని 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపించాలనీ, ఆ ఘటనలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖపై సమీక్ష నిర్వహించి ఇలాంటి తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం, నిత్యావసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలనీ, పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కోరారు.


**MOSCHIP TECHNOLOGIES LIMITED**
CIN: L31909TG1999PLC032184
Regd Office : 7th Floor, "My Home Twitza", Hyderabad Knowledge City, Hyderabad - 500081. Tel: +91 40 66229292
email: investorrelations@moschip.com website:https://moschip.com

**31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక**

రూపాయలు లక్షల్లో, ఇపిఎస్ మినహాయించి

| వివరాలు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలకు | | ముగిసిన సం॥నికి |
|---|---|---|---|---|---|---|
| | 31-Dec-25 ఆడిట్‌చేయనివి | 30-Sep-25 ఆడిట్‌చేయనివి | 31-Dec-24 ఆడిట్‌చేయనివి | 31-Dec-25 ఆడిట్‌చేయనివి | 31-Dec-24 ఆడిట్‌చేయనివి | 31-Mar-25 ఆడిట్‌చేసినవి |
| పూర్తి ఆదాయం | 15,068.44 | 14,836.21 | 12,741.71 | 43,520.75 | 33,590.04 | 47,080.52 |
| కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు) | 1,095.57 | 1,259.04 | 1,112.61 | 3,499.74 | 2,496.25 | 3,365.46 |
| కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం (పన్నుకు ముందు మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత) | 513.71 | 1,259.04 | 1,112.61 | 2,917.88 | 2,496.25 | 3,365.46 |
| కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత) | 433.60 | 1,215.26 | 1,105.98 | 2,738.66 | 2,477.39 | 3,346.45 |
| కాలవ్యవధి/ సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి/సంవత్సరం కొరకు కంప్రైసింగ్ నికర లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర నష్టం (పన్ను తరువాత)) | 373.65 | 1,245.83 | 1,067.15 | 2,660.16 | 2,337.52 | 3,106.04 |
| ఈక్విటీ వాటా మూలధనం | 3,855.37 | 3,840.87 | 3,813.83 | 3,855.37 | 3,813.83 | 3,817.62 |
| ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి) | 34,397.12 | 32,938.38 | 27,373.42 | 34,397.12 | 27,373.42 | 28,990.10 |
| వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) | వార్షికం కానిది | | | | | వార్షికంగా |
| వాటా ఒక్కింటికి ప్రాథమిక రాబడి రూ. 2/- చొప్పున | 0.23 | 0.63 | 0.58 | 1.43 | 1.31 | 1.76 |
| వాటా ఒక్కింటికి డైల్యూటెడ్ రాబడి రూ. 2/- చొప్పున | 0.21 | 0.60 | 0.56 | 1.35 | 1.25 | 1.70 |

**స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నెంబర్లు**

| వివరాలు | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలకు | | ముగిసిన సం॥నికి |
|---|---|---|---|---|---|---|
| | 31-Dec-25 ఆడిట్‌చేయనివి | 30-Sep-25 ఆడిట్‌చేయనివి | 31-Dec-24 ఆడిట్‌చేయనివి | 31-Dec-25 ఆడిట్‌చేయనివి | 31-Dec-24 ఆడిట్‌చేయనివి | 31-Mar-25 ఆడిట్‌చేసినవి |
| పూర్తి ఆదాయం | 13,018.57 | 12,942.61 | 11,101.38 | 37,810.62 | 27,981.75 | 39,130.94 |
| కాలవ్యవధి/ సంవత్సరం కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు) | 926.53 | 1,079.11 | 1,215.02 | 3,001.58 | 2,316.54 | 2,921.79 |
| కాలవ్యవధి/ సంవత్సరానికి కొరకు నికర లాభం (పన్నుకు ముందు మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత) | 344.67 | 1,079.11 | 1,215.02 | 2,419.72 | 2,316.54 | 2,921.79 |
| కాలవ్యవధి/ సంవత్సరానికి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంల తరువాత) | 344.67 | 1,079.11 | 1,215.02 | 2,419.72 | 2,316.54 | 2,921.79 |

1) భారత ప్రభుత్వం (బిఓఐ) నవంబర్ 2025లో, కార్మిక చట్టాల నిబంధనలను నోటిఫై చేసింది. ఇవి ఇప్పటికే ఉన్న ఇరవైతొమ్మిది కార్మిక చట్టాలను ఏకీకృత చట్రంలోకి తీసుకువచ్చాయి, ఇవి ఉద్యోగ సమయంలో మరియు ఉద్యోగం తర్వాత ఉద్యోగుల ప్రయోజనాలను నియంత్రిస్తాయి మరియు ఇతర విషయాలతోపాటు, వేతనాలకు ఏకరీతినిర్వచనం మరియు సెలవులకు సంబంధించిన మెరుగైనప్రయోజనాలతో సహా మార్పులను ప్రవేశపెట్టాయి. కార్మికచట్టాల కోసం చేసిన సర్దుబాట్లు గత సేవావ్యయం నుండి ఉత్పన్నమయ్యే గ్రాట్యుటీ బాధ్యతలోపెరుగుదల మరియు సెలవు బాధ్యతలో పెరుగుదలను సూచిస్తాయి, దీని మొత్తం రూ. 581.86 లక్షలు. ఈ మొత్తం యొక్క ఒక-పర్యాయ ప్రాముఖ్యత స్వభావాన్ని పరిగణనలోకితీసుకుని, కంపెనీ దీనిని 31 డిసెంబర్,2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన లాభనష్టాల నివేదికలో 'అసాధారణ అంశం'గా పరిగణించింది.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం పై విధంగా ఉన్నవి. ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.moschip.com మరియు బిఎస్ఇ/బిఎస్ఇ వెబ్‌సైట్లు వద్ద అందుబాటులో ఉంటాయి. (స్క్రిప్ కోడ్ INE935B01025/532407).
3) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా("సెబీ") ద్వారా జారీచేసిన మార్గదర్శకాలు మరియు ఇండియాలో సాధారణంగా అమలు చేయు ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపుల్స్, దాని క్రింద సంబంధిత రూల్స్‌తో చదువగల కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఎఎస్)తో అనుసరించి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
4) 31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు 31 జనవరి, 2026న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. ఈ కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలకు సంబంధించి సమీక్షను చట్టబద్ద ఆడిటర్లు నిర్వహించారు మరియు ఈ ఫలితాలపై మార్పులులేని రిపోర్టు జారీచేయబడినది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31 జనవరి, 2026
సం/-
ఎండి & సిఇఓ



**B2B SOFTWARE TECHNOLOGIES LIMITED**
6-3-1112, 3rd & 4th Floor, AVR Tower, Begumpet, Hyderabad - 500 016
Phone: 040-23372522. Fax: 040-23322385. Email:Investorservice@b2bsoftech.com
CIN: L72200TG1994PLC018351, Website: www.b2bsoftech.com

**31 డిసెంబర్, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్)** (రూ. లక్షల్లో)

| వివరాలు | స్టాండ్‌అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరానికి | ముగిసిన త్రైమాసికం | | తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరానికి |
| | 31.12.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 | 31.12.2025 | 31.12.2024 | 31.12.2025 | 31.12.2024 | 31.03.2025 |
| ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం | 452.63 | 327.75 | 1194.33 | 1084.45 | 1,513.64 | 828.37 | 540.34 | 2242.05 | 1665.22 | 2413.69 |
| కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను& మినహాయింపుగల ఐటంలకు ముందు) | 152.16 | 64.25 | 312.02 | 237.51 | 302.92 | 166.66 | 69.67 | 344.19 | 254.77 | 325.91 |
| పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికరలాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | 152.16 | 64.25 | 312.02 | 237.51 | 302.92 | 166.66 | 69.67 | 344.19 | 254.77 | 325.91 |
| పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/ (నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | 109.53 | 59.26 | 220.22 | 190.03 | 240.49 | 124.02 | 64.68 | 252.38 | 207.29 | 263.48 |
| కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | 109.53 | 59.26 | 220.22 | 190.03 | 208.76 | 124.02 | 64.68 | 252.38 | 207.29 | 231.74 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున) | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 | 1,158.54 |
| గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యూవేషన్ రిజర్వు మినహా) ఇతర ఈక్విటీ | | | | | - | | | | | - |
| బేసిక్ మరియు డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) | 0.95 | 0.51 | 1.90 | 1.64 | 2.08 | 1.07 | 0.56 | 2.18 | 1.79 | 2.27 |

**గమనికలు:** సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల (స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com నందు అందుబాటులో కలవు. ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://b2bsoftech.com/FinancialResults పై అప్‌లోడ్ చేయబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 30 జనవరి, 2026
బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
వి బాల సుబ్రమణ్యం
పూర్తి-కాలపు డైరెక్టర్
DIN: 06399503



**ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్** IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) | CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్ పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన**

క్రింది రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**నుండిక్రింద పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలు వారి సంబంధిత ఆస్తుల తాకట్టు ద్వారా సెక్యూర్ చేయబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నిబంధనలు & షరతులను కట్టుబడుటలో విఫలమైనారు మరియు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణం ఎన్‌పిఏగా వర్గీకరించబడినది. వారిచే **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు బాకీయున్న మొత్తాలు క్రింద పట్టికలో మరింత ప్రత్యేకంగా వివరించి జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనుట జరిగింది మరియు సదరు మొత్తాలపై తదుపరి వడ్డీ వర్తించబడుతుంది మరియు వారి సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం దానిని వసూలు చేయుటు జరుగుతుందని తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నం. | రుణం తరహా | రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల పేరు | సెక్షన్ 13(2) నోటీసు తేది | సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బకాయి ఉన్న మొత్తం |
|---|---|---|---|---|---|
| 1 | 144589845 | ఆస్తిపై రుణం | 1. పింకీ శర్మ 2. హేమరాజ్ స్వామి | 08.08.2025 | INR 10,28,776.47/- |

**ఆస్తి చిరునామా:** ప్లాట్ నం. 115/పి (భాగము) యొక్క పోర్షన్, (25 చ.గజాలు) మరియు ప్లాట్ నం. 116/పి (33 చ.గజాలు), మొత్తం విస్తీర్ణం 58 చ.గజాలు లేదా 48.49 చ.మీటర్లకు సమానమైన ఖాళీ భూమి యొక్క మొత్తం భాగము మరియు విస్తీర్ణం, సర్వే నం.లు 224/బి1 మరియు 224/బి2 భాగము, గణేష్ నగర్, జైపల్లి గ్రామం, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, జల్పల్లి మునిసిపాలిటీ క్రింద, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట్, తెలంగాణ-500005, మరియు హద్దులు: **తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నంలు. 115/పి మరియు 116/పి, ఉత్తరం: ప్లాట్ నం. 115/పి (భాగము) యొక్క పోర్షన్, దక్షిణం: ప్లాట్ నం. 116/పి**

ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా పై పట్టికలో పేర్కొన్నట్లు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి ఉన్న మొత్తాలను వారి సదరు తేదీల నుండి కాంట్రాక్చువల్ రేటుతో దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥వాటిని చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మిమ్ములను కోరడమైనది. విఫలం చెందితే, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్ కు దీనిపై పేర్కొన్న ఆస్తుల తాకట్టు పై సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద క్రింది సంతకందారు తగిన చర్యలు ప్రారంభించుటకు అధికారం కలిగియున్నారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా సదరు సెక్యూర్డ్ ఆస్తులను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేధింపబడినారు.

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
తేది: 01.02.2026
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ



**ZEN TECHNOLOGIES LIMITED** being there...
CIN:L72200TG1993PLC015939
Regd. Office: B-42, Industrial Estate, Sanathnagar, Hyderabad - 500018, Telangana, India. Tel.: +91 40 23814894
Fax: +91 40 23813694, Email id: cosec@zentechnologies.com
Website: www.zentechnologies.com

**31 డిసెంబర్, 2025తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికిఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక**

ఆడిట్ కమిటీ యొక్క సిఫారసుల ఆధారంగా, 31 డిసెంబర్, 2025తో ముగిసిన 3వ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను 31 జనవరి, 2026న నిర్వహించిన వారి సమావేశంలో జెన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు.
పై పేర్కొన్న ఆర్థిక ఫలితాలకు సంబంధించిన పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.zentechnologies.com/half-yearly-quarterly-results పై అందుబాటులో ఉన్నాయి మరియు ఈ సమాచారాన్ని దిగువ ఇచ్చిన క్విక్ రెస్పాన్స్ కోడ్ స్కాన్‌చేయుట ద్వారా పొందవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
Zen Technologies Limited
సం/-
అశోక్ అట్లూరి
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
DIN:00056050
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31 జనవరి, 2026



**VISHNU CHEMICALS LIMITED**
CIN: L85200TG1993PLC046359
Regd. Office: Plot No. C-23 , Road No. 8, Film Nagar, Jubilee Hills, Hyderabad, Telangana -500096
Ph: +91-40-23327723, Fax: 040-23314158,
E-mail id: investors@vishnuchemicals.com, Website: www.vishnuchemicals.com

**31 డిసెంబర్, 2025తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక సారాంశం** (రూ. లక్షల్లో)

| క్ర. సం | వివరాలు | స్టాండ్‌అలోన్ | | | కన్సాలిడేటెడ్ | | |
|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం 31.12.2025 ఆడిట్‌చేయనివి | ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2025 ఆడిట్‌చేయనివి | ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి | ముగిసిన త్రైమాసికం 31.12.2025 ఆడిట్‌చేయనివి | ముగిసిన తొమ్మిది నెలలకు 31.12.2025 ఆడిట్‌చేయనివి | ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి |
| 1 | కార్యకలాపాల నుండి పూర్తి ఆదాయం (నికర) | 30514.59 | 87248.42 | 27984.00 | 41132.80 | 115939.20 | 37122.06 |
| 2 | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలకు ముందు) | 2907.48 | 7943.58 | 3011.04 | 4357.27 | 13119.80 | 4442.36 |
| 3 | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత) | 2907.48 | 7943.58 | 3011.04 | 4357.27 | 13119.80 | 4442.36 |
| 4 | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంల తరువాత) | 2189.83 | 5943.46 | 2234.47 | 3376.07 | 9886.84 | 3439.70 |
| 5 | కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 2184.60 | 5932.24 | 2230.73 | 3768.84 | 10846.99 | 3022.40 |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ము.వి.రూ. 2/- చొప్పున) | 1346.31 | 1346.31 | 1310.54 | 1346.31 | 1346.31 | 1310.54 |
| 7 | వాటా ఒక్కింటికి రాబడి (రూ. 2/- చొప్పున) (వార్షికం కానిది) | | | | | | |
| | బేసిక్: (రూ.) | 3.25 | 8.83 | 3.41 | 5.02 | 14.69 | 5.25 |
| | డైల్యూటెడ్: (రూ.) | 3.25 | 8.83 | 3.41 | 5.02 | 14.69 | 5.25 |

**గమనికలు:**
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31 డిసెంబర్, 2025తో ముగిసిన మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పైన పేర్కొన్నవి సారాంశం. సదరు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 31 జనవరి, 2026 తేదీన నిర్వహించిన కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nse-india.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vishnuchemicals.com లో కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరపున మరియు కొరకు
For Vishnu Chemicals Limited
సం/-
సిహెచ్. సిద్దార్థ
జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01250728
ప్రదేశం: హైదరాబాద్
తేది: 31 జనవరి, 2026